‘ఆసరా’తో మహిళలకు రుణవిముక్తి

- మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా
- రూ.5,91,00,000 చెక్కు అందజేసిన కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్


మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న మక్బూల్ అహమ్మద్


సీఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కదిరి టౌన్: టీడీపీ హయాంలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన స్వయం సహాయక మహిళా సంఘాలకు సీఎం జగనన్న ఆర్థిక భరోసా కల్పించి వైఎస్సార్ ఆసరా ద్వారా వారిని రుణ విముక్తులను చేశారని కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ అన్నారు. కదిరి రూరల్ మండలం పీవీఆర్ గ్రాండ్‌లో గురువారం వైఎస్సార్ ఆసరా సంబరాలను మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా అధ్యక్షతన నిర్వహించారు. మక్బూల్ అహమ్మద్ ముఖ్య అతిథిగా హాజరై కదిరి పట్టణంలోని మహిళా సంఘాలకు రూ. 5.91 కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల నాటికి డ్వాక్రా సంఘాలకు రూ.11,069 కోట్ల రుణాలు అప్పులుండేవని, అధికారంలోకి వస్తే ఈ రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. గెలిచిన తర్వాత రుణాలు మాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారన్నారు. చంద్రబాబు దిగిపోయేనాటికి రుణాలు రూ. 25,571 కోట్లకు చేరాయన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగనన్న నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరా కింద నిధులు విడుదల చేసి మహిళా సంఘాలను రుణ విముక్తులను చేశారన్నారు. కోటి 4 లక్షల మంది మహిళలకు సున్నా వడ్డీ కింద రూ. 5,500 కోట్లు చెల్లించారన్నారు. ఒక వైపు రాష్ట్రాభివృద్ధి, మరో వైపు సంక్షేమ పథకాలను అమలు చేసి జగనన్న పేదలకు అండగా నిలిచారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా రూ. 2.53 లక్షల కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాలకు జమ చేశారన్నారు. ప్రతి మహిళా సీఎం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 9404 మంది అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు ఆసరా నిధులు జమ అయ్యాయన్నారు.

జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళా సంఘాలకు రుణాలు మాఫీ చేయడంతో మహిళలు జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటామన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి షాకీర్, వైస్ చైర్‌పర్సన్ గంగాదేవి, కౌన్సిలర్లు కళ్యాణ్‌కుమార్, ఇస్మాయిల్, షబ్బీర్, ఖాసీం, నాయకులు పరికి సాధిక్, మురళి, రవి, నాసీర్, ఖలందర్ పాల్గొన్నారు.

కదిరి వీవర్స్ కాలనీలో టీడీపీ ఖాళీ



టీడీపీ నాయకులకు కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న మక్బూల్ అహ్మద్, శాంతమ్మ, పార్టీలో చేరినవారితో మక్బూల్ అహమ్మద్, శాంతమ్మ

- భారీగా వైఎస్సార్‌సీపీలో చేరిక
- కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన మక్బూల్ అహమ్మద్, శాంతమ్మ

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 34వ వార్డు వీవర్స్‌కాలనీలో టీడీపీ ఖాళీ అయ్యింది. ఆ కాలనీకి చెందిన టీడీపీ నాయకుడు, వాల్మీకి సంఘం నాయకుడు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతమ్మ వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మక్బూల్ అహమ్మద్, శాంతమ్మ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. సీఎం జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి సోపానాలన్నారు. వైఎస్సార్‌సీపీలో చేరినవారిలో ఆంజనేయులు, వెంకటరమణ, లక్ష్మినారాయణ, శంకర్, చందు, జయరాం, రామాంజి, వెంకటనాయుడు, రామచంద్ర, రమణ, లక్ష్మన్న, రాజు, మహేష్, సురేష్, నాగరాజు, నాగేష్, భాస్కర్, సుబ్రమణ్యం, సుధాకర్, అంజి, వీరయ్య, సాంబ, మోహన్, వెంకటప్ప, బుజ్జి, ఫయాజ్, అటో అంజి, రామిరెడ్డి, నాగేంద్ర, శీన తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, పరికి సాధిక్‌బాషా, రవి పాల్గొన్నారు.

నులిపురుగులను నివారిద్దాం


పోస్టర్లు విడుదల చేస్తున్న వైద్యాధికారి రామకృష్ణ

బత్తలపల్లి: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ శుక్రవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆయన పోస్టర్లును విడుదల చేసి మాట్లాడారు. నులిపురుగుల నివారణ కోసం 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్‌మాత్రలు పంపిణీ చేయాలని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లుకు సూచించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వీటిని అందజేయనున్నట్లు తెలిపారు. సీహెచ్‌ఓ రాజశేఖర్, పర్యవేక్షకులు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరమ్మ పాల్గొన్నారు.

పారదర్శకంగా క్లెయింల పరిష్కారం

బత్తలపల్లి: ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో బీఎల్‌ఓలదే ముఖ్యపాత్ర అని, ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పిదాలు చేయకుండా ఎన్నికల నిబంధనలు పాటించాలని తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ శివనాగప్రసాద్ సూచించారు. పెండింగ్ క్లెయింల పరిష్కారంపై గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బల్క్‌గా అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించరాదని స్పష్టం చేశారు. చేర్పులు, తొలగింపులు, మృతులు సబంధించి బీఎల్‌ఓలు రిజిస్టర్లును తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. డబుల్ ఎంట్రీలు ఉంటే గుర్తించాలన్నారు. ఫారం-7 ద్వారా తొలగింపులు చేసేటప్పుడు తప్పక నోటీస్-13, 14 జారీ చేయాలని సూచించారు. ఈఓఆర్డీ దివాకర్, ఏఎస్‌ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, ఏఓ ఓబిరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ శివశంకర్‌నాయక్

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సంజీవపురం, యర్రాయపల్లి, ఈదుల ముష్టూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శివశంకర్‌నాయక్ గురువారం పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, దివ్యాంగులు కేంద్రంలోకి వెళ్లేందుకు రోప్ తదితర సౌకర్యాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులను ఏర్పాటు చేయించేలా చూడాలని వీఆర్‌ఓలకు సూచించారు.

రిజిస్ట్రేషన్లు పక్కాగా చేపట్టండి


రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శివనాగప్రసాద్

బత్తలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్‌ను పక్కాగా చేపట్టాలని ఎంపీడీఓ శివనాగప్రసాద్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం-2లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. తప్పిదాలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న డాక్టర్ దిలీప్‌కుమార్

ధర్మవరం రూరల్: గర్భిణుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని దర్శనమల పీహెచ్‌సీ డాక్టర్ దిలీప్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన 52 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగాదికుంట ట్రస్టు అవధూత మాదన్న స్వామి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సీహెచ్‌ఓ కళావతి, హెల్త్ సూపర్‌వైజర్లు రాజశేఖర్‌రెడ్డి, జైతూన్‌బీ పాల్గొన్నారు.

డీఏఓగా పీవీ రమణ

కదిరి అర్బన్: ఆర్డీఓ కార్యాలయ డివిజినల్ లెవెల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పీవీ రమణను నియమిస్తూ రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈయన గతంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేశారు.

క్షతగాత్రుడు మృతి


నవీన్‌కుమార్‌రెడ్డి (ఫైల్)

కదిరి టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని బెంగళూరుకు తరలిస్తుండగా మృతి చెందాడు. వివరాలు... తనకల్లు మండలం కోర్తికోట పంచాయతీ కొండమెనుకపల్లికి చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి (42) కదిరిలో టీకోప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, ఓ కుమార్తె ఉన్నారు. బుధవారం సాయంత్రం బుధవారం సాయంత్రం కదిరి రూరల్ మండలం కౌలేపల్లి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బలమైన గాయాలయ్యాయి. కదిరి ఏరియా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కు చనిపోవడంతో కుటుంబసభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

గొడవలకు దూరంగా ఉండాలి


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

ఓడీచెరువు: ఎస్‌ఐ వంశీకృష్ణ గురువారం ఆకుతోటపల్లిలో గ్రామసభ నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గొడవలకు దూరంగా ఉండాలన్నారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఏఎస్‌ఐ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు.

యాత్ర-2 సినిమాను వీక్షించిన మక్బూల్

కదిరి టౌన్: రాష్ట్రంలో 15 సంవత్సరాలుగా చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, ప్రజా నాయకుడిగా, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎదిగిన తీరు ఆధారంగా తెరకెక్కించిన యాత్ర 2 సినిమాను కదిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ వీక్షించారు. గురువారం సాయంత్రం ఆయన కార్యకర్తలతో కలిసి పట్టణంలోని వేమల థియేటర్‌లో ఫస్ట్‌షోకు వెళ్లి సినిమాను వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగనన్న చేపట్టిన పోరాటాలను, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంగా జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు యాత్ర-2 సినిమా కళ్లకు కట్టిందని అన్నారు. ప్రతి ఒక్కరి మనస్సును కదిలించేలా సినిమాను నిర్మించారన్నారు. ఈ సినిమాకు ప్రేక్షకులనుంచి విశేష ఆదరణ లభించిందన్నారు.


కార్యకర్తలు, నాయకులతో కలిసి సినిమాను వీక్షిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్

యాత్ర-2 సినిమాకు తరలిన జనం

కనగానపల్లి: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, సీఎం జగన్ చేపట్టిన పాదయాత్రల ఆధారంగా తీసిన యాత్ర-2 సినిమా గురువారం విడుదలైంది. ఈ సినిమాను తిలకించేందుకు కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్ అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో ధర్మవరం, అనంతపురం పట్టణాలకు తరలివెళ్లారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతో ధర్మవరం రంగా థియేటర్‌లో సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. వైఎస్సార్ అభిమానులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.


యాత్ర-2 సినిమాను తిలకించేందుకు ధర్మవరం వెళ్లిన చెన్నేకొత్తపల్లి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

ఆర్డీటీ పాఠశాలలో ఏరియా లెవెల్ ఫెస్టివల్

ధర్మవరం రూరల్: పోతుకుంట ఆర్డీటీ పాఠశాలలో గురువారం ఏరియా లెవెల్ ఫెస్టివల్ నిర్వహించారు. ఐదుక్లస్టర్లనుంచి విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, ఆర్డీటీ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లల విద్యా ప్రగతిని పరీక్షించారు. పోతుకుంట క్లస్టర్‌కు సంబంధించి ప్రథమ బహుమతి, దర్శనమల క్లస్టర్ రెండవ బహుమతి దక్కించుకుంది. రోటరీ క్లబ్ సభ్యుడు కృష్ణమూర్తి హాజరై విద్యార్థులకు మంచి సందేశాన్ని ఇచ్చారు. ఆర్డీటీ ఏటీఎల్ శ్రీనివాసులు, టీచర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

ఈక్రాప్ నమోదు పూర్తి చేయండి

అమడగూరు: రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించి రైతులు ఈనెల 15లోపు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకునేలా చూడాలని వ్యవసాయాధికారి వెంకటరమణాచారి సూచించారు. గురువారం ఆయన రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. రైతులు రైతుభరోసా కేంద్రానికి వెళ్లి పంట, భూమి వివరాలు నమోదు చేయించి ఈకేవైసీని తీసుకోవాలన్నారు.

ప్రతి గ్రామంలో ఉపాధి పనులు

ఓడీచెరువు: మండలంలోని ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో వరలక్ష్మి గురువారం తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో పనులు కల్పించాలని, కల్పించిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏపీఎం సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసి మృతి


రవికాంతాచారి(ఫైల్)

కదిరి అర్బన్: కాళసముద్రం వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా ప్యాపిలికి చెందిన రవికాంతాచారి (38) అనే వ్యక్తి మృతి చెందాడు. రవికాంతాచారితో పాటు మరో ఇద్దరు కారులో తిరుమలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కాళసముద్రం వద్ద స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనం అదుపు తప్పి ముందు వెళ్తున్న మినీ బస్సును ఢీకొంది. ప్రమాదంలో రవికాంతాచారి అక్కడికక్కడే మృతి చెందగా కారులో ఉన్న మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. రూరల్ పోలీసులు మృతదేహాన్ని కదిరి ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

క్లుప్తంగా

ఆటో బోల్తా... విద్యార్థులకు స్వల్ప గాయాలు


బోల్తాపడిన ఆటో వద్ద గుమికూడిన జనం

పుట్టపర్తి అర్బన్: స్కూల్ ఆటో బోల్తాపడి విద్యార్థులు గాయపడ్డారు. ఈఘటన పుట్టపర్తి మండలం పెడపల్లి వద్ద గురువారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపినమేరకు...గ్రామంలో ఉదయ్‌కిరణ్ ప్రైవేటు పాఠశాలకు గోరంట్ల పట్టణానికి చెందిన ఆటోలో సమీప గ్రామాలైన బత్తలపల్లి, పైపల్లి, గువ్వల గుట్టపల్లి గ్రామాల విద్యార్థులు వచ్చి వెళ్లేవారు. గురువారం సాయంత్రం 20మందికి పైగా విద్యార్థులతో వెళ్తున్న ఆటో పాఠశాల దాటిన తర్వాత ఫర్లాంగు దూరంలో రోడ్డు పక్కన ఉన్న గోతిలోకి దూసుకెళ్లింది. దీంతో డ్రైవర్ నరసింహులు అక్కడి నుంచి ఉడాయించాడు. చిన్నారుల ఆక్రందనలు విన్న రోడ్డు పక్కన వెళ్తున్న జనం వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. 5 మందికి స్వల్పగాయాలు కావడంతో సపర్యలు చేపట్టి ఇళ్లకు పంపారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

నివాళులర్పించిన కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి


నివాళులర్పిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం: పట్టణంలోని యాదవవీధికి చెందిన అరిగెల సాలమ్మ మృతి చెందింది. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి గురువారం వెళ్లి సాలమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విజయంతో తిరిగి రండి


క్రీడాకారులను అభినందిస్తున్న ఝాన్సియా

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో సత్తా చాటి విజయం సాధించి ధర్మవరానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం సిస్టర్ ఝాన్సియా పిలుపునిచ్చారు. కర్నూలులో ఈనెల 9నుంచి జరిగే 14వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఆ పాఠశాలకు చెందిన అభిలాష్, ఫజులుద్దీన్, శబరీష్‌గౌడ్, రితీష్ ఎంపికయ్యారు. పోటీల్లో పాల్గొనేందుకు గురువారం బయల్దేరిన సదరు క్రీడాకారులను ఆమె ఆశీర్వదించారు.

మక్బూల్‌ను కలిసిన విద్యార్థి విభాగం నాయకుడు


మక్బూల్ అహమ్మద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైతన్య

కదిరి అర్బన్: వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్‌ను గురువారం ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యారంగంలో సీఎం జగనన్న అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మక్బూల్ అహమ్మద్ చైతన్యకు సూచించారు. రాష్ట్ర నాయకులు పవన్, రాఘవేంద్ర, చంద్ర, గురుబాషా, షాకీద్, సయ్యద్, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు


ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ కృష్ణమీనన్

తనకల్లు: రైతులకు నకిలీ ఎరువులను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మదనపల్లె ఏడీఏ కృష్ణమీనన్ హెచ్చరించారు. కొక్కంటిక్రాస్‌లో ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజిస్టర్లు, బిల్లు బుక్కులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, ఇన్వాయిస్‌లను పరిశీలించారు. అమర్‌నాథ్ ట్రేడర్స్‌లో రూ. 36,350 విలువైన ఎరువులకు, ఎస్ఎంబీ ఆగ్రో ట్రేడర్స్‌లో రూ.85,800 విలువైన ఎరువులకు సంబంధించిన ఇన్వాయిస్ లేకపోవడంతో సీజ్ చేశారు. మండల వ్యవసాయాధికారి శ్రీహరి నాయక్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి


సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో డీఆర్‌డీఏ పీడీ, రూడ్‌సెట్ డైరెక్టర్ తదితరులు

బత్తలపల్లి: ప్రతి మహిళా స్వయం ఉపాధితో ఆర్థికశక్తిగా ఎదగాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కెఎస్.నరసయ్య సూచించారు. బత్తలపల్లి భారతి మండల సమాఖ్య ద్వారా రూడ్‌సెట్ సహకారంతో ఆరు రోజులపాటు టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 35 మంది మహిళలకు గురువారం డీఆర్‌డీఏ పీడీతో పాటు ఎల్‌డీఎం రమణకుమార్, రూడ్‌సెట్ డైరెక్టర్ నాగరత్నమ్మ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు సాంకేతిక శిక్షణ తీసుకుని మరింతమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డీపీఎం ఎల్‌హెచ్ రాంమ్మోహన్, ఏపీఎం సుదర్శన్‌రాజు, రూడ్‌సెట్ సిబ్బంది ఉషారాణి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి


రక్తదానం చేస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీ షిరిడీ సాయిబాబా సేవా సమితి అధ్యక్షుడు సూర్యప్రకాష్ సూచించారు. పట్టణంలోని సాయినగర్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్నవారిని కాపాడేందుకు యువత రక్తదానం చేయాలన్నారు. అనంతరం 70 మంది రక్తదానం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు జలదంకి సూర్యనారాయణ, హేమంత్‌కుమార్, నారాయణరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకు అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న బండారు ఆదినారాయణ

ధర్మవరం: టౌన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆ బ్యాంకు చైర్మన్ బండారు ఆదినారాయణ, డైరెక్టర్లు వాయల్పాడు ఇనయతుల్లా, చుక్కలూరు రమేష్ తెలిపారు. పట్టణంలోని టౌన్ బ్యాంక్‌లో గురువారం ఖాతాదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.5,35,81,000తో 2024–25 సంవత్సరపు బడ్జెట్ ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపేందుకు సభ్యులు, ఖాతాదారుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు.

ఆర్జేడీ రాఘవరెడ్డికి అభినందనలు


ఆర్జేడీ రాఘవరెడ్డితో వైఎస్సార్‌టీఏ నాయకులు

పుట్టపర్తి: వైఎస్సార్ జిల్లా డీఈఓగా పనిచేస్తూ పదోన్నతిపై ఆర్జేడీగా నియమితులైన రాఘవరెడ్డిని వైఎస్సార్‌టీఏ నాయకులు గురువారం కడపలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శివయ్య, రఘునాథరెడ్డి, జంషీద్, ఇంద్రప్రసాద్, సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

క్రీడా మైదానం శుభ్రం


జేసీబీతో క్రీడా మైదానాన్ని చదును చేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: మండల పరిధిలోని బీడుమర్రి పాఠశాల క్రీడా మైదానం పిచ్చి మొక్కలతో అధ్వానంగా ఉండేది. ఆడుకునేందుకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈక్రమంలో గ్రామానికి చెందిన పలువురు దాతలు ముందుకు వచ్చి మట్టిని తెప్పించి జేసీబీతో చదును చేయించారు. పిచ్చిమొక్కలు తొలగించి క్రీడలు ఆడుకునేందుకు వీలుగా మైదానాన్ని తీర్చిదిద్దారు.